This Question Paper contains 4 Printed Pages.

**22T(A)**

# SOCIAL STUDIES, Paper - II

**(Contemporary World and India)**

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hrs. 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. మీకివ్వబడిన 2 గం॥ 45 ని॥ల సమయంలో 15 ని॥ల సమయం ప్రశ్నపత్రం చదివి, అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.
2. మీకిచ్చిన సమాధాన పత్రంలో ***Part 'A'*** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. ***Part 'B'*** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి ***Part 'A'*** కు చెందిన సమాధాన పత్రానికి జతపరచండి.
4. ***Part 'A'*** లో మూడు సెక్షన్లు *I, II, III* ఉన్నాయి.
5. సెక్షన్ - *III* లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు *(Internal choice)* కలదు.
6. మీకివ్వబడిన ప్రపంచ పటమును ***Part 'A'*** సమాధాన పత్రానికి జతచేయండి.

---

## Part - A

***Time : 2 hrs. 15 min.*** ***Marks : 35***

### SECTION - I

*7×1=7*

**సూచనలు :**

*(i)* అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

*(iii)* ప్రతి ప్రశ్నకు 1 - 2 వాక్యాలలో సమాధానం రాయండి.

**1.** రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?


**2.** 1909 లో ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలు ఎందుకు ఏర్పాటు చేశారు?

**3.** ఒక ప్రాంతీయ పార్టీకి, ఒక జాతీయ పార్టీకి ఉదాహరణలివ్వండి.



www.sakshieducation.com


★ **క్రింది గ్రాఫ్‌ని పరిశీలించి 4, 5 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**




4. DMDK, DMK గెలిచిన మొత్తం సీట్లెన్ని?

5. పై గ్రాఫ్ ప్రకారం ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది?

★ **క్రింది పటాన్ని పరిశీలించి 6, 7 ప్రశ్నలకు జవాబులు రాయండి.**




6. నర్మదా నది యొక్క ప్రవాహ దిశ ఏది?

7. నర్మదా నది పై ఆనకట్టలు కట్టడానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడానికి కారణాలు ఏమిటి?

## SECTION - II

$6 \times 2 = 12$

**సూచనలు :** (i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నకు 4 - 5 వాక్యాలలో సమాధానాలు రాయండి.

8. గ్రామీణ చైనా ఎదుర్కొన్న సంక్షోభాలను తెల్పండి.
9. భారతదేశం సమాఖ్య విధానం కల్గినదని ఎట్లా చెప్పగలవు?
10. రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టం - 1956 గూర్చి రాయండి.
11. ప్రత్యేక రాష్ట్రం కావాలని తెలంగాణా ప్రజలు ఎందుకు కోరుకున్నారు?
12. సన్-యెట్-సన్ లో నీకు నచ్చిన గుణాలేవి? ఎందుకు?
13. యుద్ధాలను నివారించడం గురించి రెండు నినాదాలు రూపొందించండి.

## SECTION - III

$4 \times 4 = 16$

**సూచనలు :** (i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా ఒకదానిని ఎన్నుకొని సమాధానం రాయండి.

(iv) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.

14. (a) క్రింది పేరాను చదివి, వ్యాఖ్యానించండి.

పౌరహక్కుల ఉద్యమంలో నల్లజాతి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయితే ఈ ఉద్యమంలోనూ పురుషుల ఆధిపత్యం ఉందని, తమని ఎవరూ పట్టించుకోవటం లేదని వాళ్ళు భావించసాగారు. ప్రఖ్యాత వాషింగ్టన్ ప్రదర్శనలో ఒక్క మహిళను కూడా మాట్లాడనివ్వలేదు. మహిళల సమానత్వం కోసం మహిళలు పోరాడాలని వాళ్ళు భావించసాగారు.

**(లేదా)**


(b) క్రింది పేరాను చదివి, వ్యాఖ్యానించండి.

భారతదేశంలోకి స్వేచ్ఛగా విదేశీ పెట్టుబడులు, వస్తువులను అనుమతించేలా భారత ఆర్థిక విధానం బలవంతంగా సరళీకృతం చేయబడింది. ఇంకొకవైపు కొత్త సామాజిక వర్గాలు మొదటిసారిగా తమ రాజకీయ ఆకాంక్షలను సాధించుకోవడానికి ప్రయత్నించసాగాయి. అంతేకాకుండా రాజకీయ జీవితంలో మతపర జాతీయతా వాదం, మతం పేరుతో రాజకీయ సమీకరణలు ముఖ్యాంశాలుగా మారాయి. వీటన్నిటి కారణంగా భారతీయ సమాజం తీవ్ర కల్లోలానికి లోనయ్యింది.




www.sakshieducation.com

**15.** *(a)* క్రింది గ్రాఫ్‌ని పరిశీలించి, విశ్లేషణ చేయండి.




**(లేదా)**

*(b)* క్రింది గ్రాఫ్‌ని పరిశీలించి, విశ్లేషణ చేయండి.




**16.** *(a)* ప్రస్తుత పరిస్థితులలో మెరుగైన ప్రజాస్వామ్యానికి, నీతివంతమైన ప్రభుత్వం ఏర్పాటుకు తగు సూచనలు చేయండి.

**(లేదా)**

*(b)* నేడు అలీనోద్యమ దేశాల మధ్య విభేదాలను పరిష్కరించడానికి తగు సలహాలను రాయండి.

**17.** క్రింది వాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

*(a)* (1) పోర్చుగల్ (2) ఈజిప్టు (3) భారతదేశం (4) న్యూడీల్ ప్రకటించిన దేశం

**(లేదా)**

*(b)* (1) చైనా (2) ఇంగ్లాండ్ (3) అంగోలా

(4) వాగ్దత్త భూమిగా యూదులచే పరిగణించబడిన దేశం (ప్రామిస్‌డ్ ల్యాండ్)

This Question Paper contains 4 Printed Pages.

**22T(B)**

# SOCIAL STUDIES, Paper - II

**(Contemporary World and India)**

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2 hrs. 45 min.]** **[Maximum Marks : 40**

**గమనిక :** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి **Part-B** ప్రశ్నపత్రాన్ని **Part-A** సమాధాన పత్రానికి జతపరచండి.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 5***

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు.
3. సమాధానాలను ప్రశ్నపత్రంలోనే వ్రాయవలెను.
4. దిద్దబడిన, కొట్టివేసి వ్రాయబడిన లేదా చెరిపివేసి వ్రాయబడిన సమాధానాలకు మార్కులు ఇవ్వబడవు.

★ **ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన నాలుగు సమాధానాలలో సరైన సమాధానాన్ని ఎన్నుకొని, దానిని సూచించు అక్షరమును *(A, B, C, D)* బ్రాకెట్లలో పెద్ద అక్షరములో *(CAPITAL LETTER)* రాయండి.**

1. మార్షల్ ప్రణాళికను అమెరికా ఈ దేశాల ఆర్థిక పునరుద్ధరణకు ఏర్పాటు చేసింది. [ ]

   (A) ఇటలీ మరియు ఫ్రాన్స్

   (B) ఆస్ట్రియా మరియు ఇంగ్లాండ్

   (C) జర్మనీ మరియు జపాన్

   (D) నార్వే మరియు స్వీడన్

www.sakshieducation.com

2. బ్రిటీష్ మంత్రివర్గం ముగ్గురు సభ్యుల బృందాన్ని 1946 మార్చిలో దీనికోసం ఢిల్లీకి పంపింది. [ ]

(A) భారతదేశ స్వాతంత్ర్యానికి అనువైన రాజకీయ చట్రం చేయడానికి

(B) భారతదేశాన్ని విడగొట్టడానికి

(C) భారతదేశాన్ని సమైక్యపరచడానికి

(D) భూసంస్కరణలు అమలుపరచడానికి

3. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా, మహాత్మా గాంధీ నడిపిన మూడవ పెద్ద ఉద్యమం [ ]

(A) చంపారన్

(B) వందేమాతర ఉద్యమం

(C) క్విట్ ఇండియా

(D) సహాయ నిరాకరణోద్యమం

4. దీని ఫలితంగా 1971 సం॥లో కాంగ్రెస్ రికార్డు స్థాయిలో విజయం సాధించింది. [ ]

(A) అమీరీ హటావో

(B) బేటీ బచావో – బేటీ పఢావో

(C) బిమారీ హటావో

(D) గరీబీ హటావో

5. 'పంచశీల సూత్రాల'లో ఒకటి [ ]

(A) ఒకరి ఆంతరంగిక విషయాలలో మరొకరు జోక్యం చేసుకోవాలి.

(B) ఒకరి ఆంతరంగిక విషయాలలో మరొకరు జోక్యం చేసుకోకూడదు.

(C) బహిర్గత విషయాలలో జోక్యం చేసుకోవాలి.

(D) బహిర్గత విషయాలలో జోక్యం చేసుకోకూడదు.



www.sakshieducation.com

6. పశ్చిమాసియా సంక్షోభం వీరికి సంబంధించినది. [ ]

(A) అరబ్బులు – చైనీయులు

(B) అరబ్బులు – క్రైస్తవులు

(C) అరబ్బులు – యూదులు

(D) అరబ్బులు – హిందువులు

7. 1956 ఫిబ్రవరి 20 ప్రత్యేకత [ ]

(A) ఆంధ్ర ప్రదేశ్ అవతరణ

(B) ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు

(C) తెలంగాణా రాష్ట్ర అవతరణ

(D) పెద్ద మనుషుల ఒప్పందం

8. పాలస్తీనా విముక్తి సంఘం ప్రధాన ఉద్దేశ్యం [ ]

(A) కోల్పోయిన భూమిని శాంతియుతంగా తిరిగి పొందడం

(B) కోల్పోయిన భూమిని హింస ద్వారా తిరిగి పొందడం

(C) జుడాయిజాన్ని విస్తరింప చేయటం

(D) క్రైస్తవ మతాన్ని విస్తరింప చేయటం

9. సంకీర్ణ ప్రభుత్వాలు [ ]

(A) అనేక జాతీయ, ప్రాంతీయ పార్టీలతో కలిసి ఉండేవి.

(B) ఒకే జాతీయ పార్టీ మాత్రమే ఉండేది.

(C) ఒకే ప్రాంతీయ పార్టీ మాత్రమే ఉండేది.

(D) గవర్నర్‌తో పాలించబడేవి.

www.sakshieducation.com

**10.** భారతదేశంలో విభిన్న ప్రాంతాల్లో దీనికోసం మూడు ఉద్యమాలు జరిగాయి (ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, పంజాబ్) [ ]

(A) నీళ్ళు, నిధుల కోసం

(B) ప్రత్యేక రాజ్యాంగం కోసం

(C) ఉద్యోగాల కోసం

(D) స్వయం ప్రతిపత్తి కోసం

www.sakshieducation.com